నేడు పిఎస్ఎల్వి-సి 58 ప్రయోగం

- కౌంట్ డౌన్ ప్రారంభం

ప్రయోగ వేదికపై సిద్ధంగా ఉన్న పిఎస్ఎల్వి-సి58 రాకెట్

ప్రజాశక్తి-సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా) భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో కీలక రాకెట్ ప్రయోగానికి రంగం సిద్ధం చేసింది. పిఎస్ఎల్వి-సి 58 రాకెట్ ప్రయోగానికి సంబంధించిన 25 గంటల కౌంట్ డౌన్ ఆదివారం ఉదయం 8.10 గంటలకు ప్రారంభించింది. తిరుపతి జిల్లా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రంలోని మొదటి ప్రయోగ వేదికపై నుండి సోమవారం ఉదయం 9.10 గంటలకు ఈ రాకెట్ ద్వారా ఎక్స్ పో శాట్ అనే ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. 480 కిలోల బరువు కలిగిన ఎక్స్ పో శాట్‌తోపాటు ఒక కిలో బరువు కలిగిన కేరళ యూనివర్సిటీ విద్యార్థులు తయారు చేసిన విఐవై అనే నానో ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించడానికి ఆన్ని ఏర్పాట్లు ఇస్రో సిద్ధం చేసింది. భూమికి 650 కిలోమీటర్ల ఎత్తులోని అంతరిక్ష కక్ష్యలో తిరిగే ఎక్స్ పో శాట్ ఐదేళ్ల పాటు పనిచేయనుంది. ప్రధానంగా ఎక్స్ కిరణాలపై అధ్యయనం కోసం ఈ ప్రయోగం జరుపుతున్నారు. టెలిస్కోప్ లాగా ఈ ఉపగ్రహం అంతరిక్ష రహస్యాలను ఛేదించబోతుందని, భవిష్యత్తు ప్రయోగాలకు కీలకంగా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. కొత్త సంవత్సరం ప్రారంభం మొదటి రోజున రాకెట్ ప్రయోగం జరపడం పట్ల అందరి దృష్టి దీనిపై పడింది.

నెల్లూరులో ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన దీక్ష

విజయవాడలో నిరసన

కొనసాగుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె

ఉపాధ్యాయ, ప్రజా సంఘాల సంఘీభావం

ప్రజాశక్తి-యంత్రాంగం

తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె కొనసాగింది. ఆదివారంనాటికి 12వ రోజుకు చేరుకుంది. హెచ్ఆర్ పాలసీ ప్రకటించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారికి ఉపాధ్యాయులు, కార్మిక, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి.

సమగ్ర శిక్ష కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న ఈ సమ్మెల్లో పలువురు మాట్లాడుతూ విద్యా శాఖా మంత్రి రాష్ట్ర నాయకులను చర్చలకు పిలిచి న్యాయమైన సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఎస్ఎస్ఎ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. శనివారం జరిగిన చర్చల్లో ఎటువంటి పురోగతీ లేదని, చర్చలు విఫలం కావడానికి ప్రభుత్వమే కారణమని అన్నారు.

తిరుపతిలోని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహం వద్ద ఆయనను ఉద్యోగులు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించాయి. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సమ్మెకు ఎస్టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సాయిశ్రీనివాస్, జవహర్‌రాజు సంఘీభావం తెలిపారు. ఎస్ఎస్ఎ ఉద్యోగులతో చర్చలు జరిపి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు.

గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో మోకాళ్లపై నిలుచొని, ముక్కు, చెవులు, నోరు మూసుకొని నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేట సమ్మె శిబిరంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. నెల్లూరు జిల్లా సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఎపిటిఎఫ్ నాయకులు రూ. పదివేలు, యుటిఎఫ్ నాయకులు 10,500 ఆర్థిక సాయం చేశారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లా, బాపట్ల, నెల్లూరు, ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, కాకినాడ జిల్లా కాకినాడలో, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో, విశాఖ, అనకాపల్లి, శ్రీకాకుళం జిల్లా, విజయనగరం జిల్లా సమ్మె కొనసాగింది.

సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు

- ఎపి రజక వృత్తిదారుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య డిమాండ్

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా రజకులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, రజక మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యల నివారణకు సామాజిక రక్షణ చట్టం వెంటనే చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఎల్‌బిజి భవన్‌లో సంఘం ప్రాంతీయ సదస్సు టంగుటూరి రాము అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన భాస్కరయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయినా సామాజిక సేవ వృత్తి చేస్తోన్న రజకులపై పెత్తందారులు, పెత్తందారీ ప్రజాప్రతినిధుల అనుచరులు దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రజకులపై అక్రమంగా కేసులు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రజక మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రజకుల కోసం సామాజిక రక్షణ చట్టం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రజకుల సమస్యలను గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర మంత్రులు, బిసి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, బిసి అభివృద్ధి సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తమ సంఘం తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రజకుల సమస్యల పరిష్కారం, సామాజిక రక్షణ చట్టం సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రజకులతో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 29న గుంటూరు జిల్లా తాడేపల్లిలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తామన్నారు. సదస్సులో శ్రీ సాయిరాం జూనియర్ కాలేజీ, సాయి వికాస్ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె.మోహన్‌రావు, చేతివృత్తుదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ తోట తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ బాటలో ఆర్‌టిసి ఉద్యోగులు

విలీనం తర్వాత పెరిగిన కష్టాలు

నెల్లూరులో ఆందోళన చేస్తున్న ఆర్‌టిసి ఉద్యోగులు (ఫైల్)

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులు ఉద్యమ బాటకు సమాయత్తమవుతున్నారు. ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో ఆర్‌టిసిలో వున్న ఉద్యోగులను సాంకేతికంగా ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడం తప్ప కొత్తగా ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. గతంలో వున్న అలవెన్సులు, ప్రోత్సాహకాలు, మెరుగైన హెచ్ఆర్ పాలసీ, వైద్య సౌకర్యం వంటి వాటికి కోత పడటంతో ఉద్యోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎపిఎస్ఆర్‌టిసిలో వున్నపుడు ఉద్యోగికి ఏదైనా సమస్య వచ్చినప్పుడు, క్రమశిక్షణ చర్యలకు గురైనప్పుడు నేరుగా యజమాన్యంతో చెప్పుకుని పరిష్కరించుకునే వెసులుబాటు వుండేది. ఇపుడు ఆర్‌టిసి ఎమ్‌డికి వినతి ఇచ్చినా ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పడం తప్ప పరిష్కారానికి చొరవ తీసుకునే వ్యవస్థ లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విలీనం కాగానే ఆర్‌టిసి ఉద్యోగులందరికీ పాతపెన్షన్ విధానం అమలవుతుందని ఆశించారు. ఒపిఎస్ ఇవ్వలేమని సిపిఎస్ గానీ జిపిఎస్‌ను గానీ తీసుకోవాలని యాజమాన్యం చెబుతోంది. సిపిఎస్, జిపిఎస్ కంటే ఇపిఎఫ్ ద్వారా వచ్చే పెన్షన్ మేలని ఉద్యోగులు ఎక్కువ మంది అటువైపు మొగ్గుచూపుతున్నారు. అలాగే సరెండర్ లీవులకు సంబంధించి 2017 నుంచి 2020 వరకు వున్న బకాయిలను ఎత్తేసిన ప్రభుత్వం ఆ తర్వాత కూడా దాదాపు రూ.350 కోట్లు పెండింగ్ పెట్టేసింది. అన్ని ప్రభుత్వ శాఖల తరహాలో ఉద్యోగోన్నతులు వస్తాయని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలింది. 8వ తరగతి అర్హతతో డ్రైవర్, 10వ తరగతి అర్హతతో కండక్టర్లు ఆర్‌టిసిలో ఎక్కువగా వున్నారు. ఎడిసి, ట్రాఫిక్‌లలో ఇచ్చే ఉద్యోగోన్నతుల్లో ఇప్పటి వరకు సగటున 25 ఏళ్లదాటిన డ్రైవర్లు, కండక్టర్లకు ఉద్యోగోన్నతులు లభించేవి. ప్రభుత్వంలో విలీనం అయ్యాక ఎడిసి పోస్ట్ జూనియర్ అసిస్టెంట్ పోస్టుతో సమానమని, డిగ్రీ వుంటేనే ఉద్యోగోన్నతి అంటూ ఆర్‌టిసి యజమాన్యం చెప్పడంతో ఆర్‌టిసిలోని అన్ని ఉద్యోగ సంఘాలు ఉద్యమబాట పట్టాయి. విద్యార్హతతో ప్రమేయం లేకుండా పాతపద్ధతిలో ఉద్యోగోన్నతుల అవకాశం కల్పించాలనే వారి డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసిలో పాత నిబంధనలతోనే ఉద్యోగోన్నతులు కల్పించేలా ఉత్తర్వులిచ్చింది. అయితే క్రమశిక్షణ చర్యలకు గురైన వారికి ఉద్యోగోన్నతి లేదనే నిబంధన పెట్టడంతో మెజారిటీ డ్రైవర్లు, కండక్టర్లు ఉద్యోగోన్నతులకు నోచుకోవడం లేదు. అలాగే అలవెన్సుల అంశంలో ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా.. ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు. కార్పొరేషన్‌లో వున్నపుడు ఆర్‌టిసి సొంత ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందేవి. అక్కడ అందుబాటులో లేని చికిత్సలను ప్రైవేటు ఆస్పత్రుల్లో పొందేవారు. ఇపుడు ప్రభుత్వం హెల్త్‌కార్డుల ద్వారా సేవలు అందిస్తామని చెబుతున్నా.. ఆచరణలో మాత్రం చాలా ఆస్పత్రుల్లో ప్రభుత్వ హెల్త్‌కార్డులకు వైద్యం అందడం లేదు. అలాగే ఈ ఐదేళ్ల కాలంలో ఒక్క బస్సునూ కొనుగోలు చేయకుండా హైర్ బస్సులను ప్రవేశపెట్టడం, అవసరమైతే బస్సు సర్వీసులను ప్రభుత్వం రద్దు చేస్తుండటంతో ఆర్‌టిసి మనుగడపైనా ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే ఎస్‌డబ్ల్యుఎఫ్, ఎన్‌ఎంయు ఆందోళనలు చేయడంతోపాటు భవిష్యత్తు కార్యాచరణ చేపట్టాయి.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 975 of 2023

BETWEEN:
Union Bank of India, Enkipadu Branch, Krishna Dist, Represented by its Senior Branch Manager **... Applicant**
AND :
M/s. Mithra Tag Armored Private Limited & 3 others ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To
D1 : M/s. Mithra Tag Armored Private Limited, D.No. 4-151, NH, Prasadampadu, Vijayawada, NTR District - 521108
D2 : Mr. Maganti Subrahmanyam, D.No. 4-151, NH, Prasadampadu, Vijayawada, NTR District - 521108
D3 : Mr. Maganti Venkata Srinivas, S/o. Maganti Subrahmanyam, D.No. 4-151, NH, Prasadampadu, Vijayawada, NTR District - 521108
D4 : M/s. Radha Madhav Automobiles Pvt. Ltd., D.No. 4-151, Besides AP Seeds Corporation, Prasadampadu, Vijayawada, NTR District - 521108.

1) Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m, or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 20-02-2024** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.

Given under my hand and seal of the Tribunal on this the day of 30 th December, 2023 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal
Visakhapatnam

ఆహ్వాన పత్రాలను ఆవిష్కరిస్తున్న పుట్టంరాజు తదితరులు

రాజమండ్రిలో 5, 6, 7 తేదీల్లో
అంతర్జాతీయ తెలుగు మహాసభ

- ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి (బాపట్ల జిల్లా)

రాజమండ్రిలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో నిర్వహించే అంతర్జాతీయ తెలుగు మహాసభ కరపత్రాలను అద్దంకిలోని రోటరీ సంస్థ కార్యాలయంలో సాహితీ మిత్రమండలి గౌరవాధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఆదివారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రమేవ జయతే అనే నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా డాక్టర్ కేశిరాజు శ్రీనివాస్, తెలుగు భాషాభిమాని చైతన్యరాజు నిర్వహణలో రాజమహేంద్ర వరంలో తెలుగు మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు భాషలోని 25 ప్రక్రియలపై సదస్సులు, గ్రంథావిష్క రణలు, కళా ప్రదర్శనలు జరగనున్నాయన్నారు. తెలుగు భాషా వైభవాన్ని చాటే తెలుగు మహాసభను జయప్రదం చేయాలని కోరారు. సాహితీ మిత్రమండలి, అద్దంకి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. కె.వి.పోలిరెడ్డి, లక్కరాజు శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మెయిన్ లైన్లో ఆగిన
యశ్వంత్‌పూర్-కారటగి ఎక్స్‌ప్రెస్ రైలు

ఇబ్బందిపడ్డ ప్రయాణికులు

ప్రజాశక్తి-రాయదుర్గం

యశ్వంతపూర్ నుంచి అనంతపురం జిల్లా రాయదుర్గం మీదుగా కారటగి మధ్య ప్రతిరోజూ తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు ఆదివారం వేకువజామున 4:40 గంటలకు రాయదుర్గం రైల్వేస్టేషన్‌లో 1వ నెంబర్ ప్లాట్‌ఫారం చేరుకోవాల్సి ఉండగా మధ్యలో ఉన్న మెయిన్ లైన్ మీద ఆగిపోయింది. 1, 2 ప్లాట్ ఫారాలపై అప్పటికే గూడ్స్ రైళ్లు ఆగి ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మెయిన్ లైన్‌లో ఆపినట్లు స్టేషన్ మాస్టర్ ధర్మతేజ తెలిపారు. దీంతో ఎటువైపు దిగాలో తెలియక ప్రయాణికులు కాసేపు తికమక పడి అటువైపు కొందరు, ఇటువైపు కొందరు దిగి, గూడ్స్ రైళ్ల మధ్య సందుల్లో నడుచుకుంటూ వెళ్లారు. మహిళలు చిన్న పిల్లలను, లగేజీని అతికష్టం మీద మోసుకుంటూ వచ్చారు. దీనిపై స్టేషన్ మాస్టర్ వివరణ ఇస్తూ పుట్టపర్తి రైలు మార్గంలో సొరంగం నిర్మాణం పనులు జరుగుతున్న దృష్ట్యా ఆ మార్గం మీద ప్రయాణించే గూడ్స్ రైళ్ల కూడా రాయదుర్గం-బళ్లారి- చిక్కజాజూరు మార్గం మీదుగా మళ్లించడంతో సగటున రోజుకు 30 వరకూ గూడ్స్ రైళ్ల ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ఇంజన్ మొరాయించడంతో ఓబుళాపురం స్టేషన్ ప్లాట్‌ఫారంపై గూడ్స్ రైలు ఆగిపోయిందన్నారు. కారటగి-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు రాయదుర్గం స్టేషన్‌కు వచ్చేసరికి రెండు ప్లాట్‌ఫారాలలో రెండు గూడ్స్ రైళ్ల ఆగి ఉండడంతో రైలును సకాలంలో గమ్యస్థానం చేర్చాలనే ఉద్దేశంతో స్టేషన్ మధ్యలో ఉన్న మెయిన్ లైన్‌లో ఆపినట్లు తెలిపారు.

అమృత్ భారత్ రైలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆమదాలవలస

పశ్చిమ బెంగాల్‌లో మాల్డా టౌన్ నుంచి బెంగుళూరు మధ్య నడిచే అమృత్ భారత్ రైలును శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస) రైల్వేస్టేషన్‌లో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళంలో నిలిచే ఈ రైలులో 12 స్లీపర్ క్లాసులు, ఎనిమిది జనరల్ బోగీలు ఉంటాయన్నారు. ఎసి కోచ్‌లు ఉండవని తెలిపారు. రూ.25 కోట్లతో అమృత్ భారత్ స్టేషన్ నిర్మాణం తొందరలోనే జరుగనుందని, దీంతో శ్రీకాకుళం రైల్వేస్టేషన్ రూపురేఖలు మారిపోనున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజానీకానికి ఉపయోగపడేలా మరిన్ని రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎడిఆర్ఎం ఎ.కెగుప్తా, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, రైల్వేస్టేషన్ మేనేజర్ మొదలవలస రవి, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ గణేష్ తాపా, రైల్వే బుకింగ్ సూపర్‌వైజర్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానికి పవన్ రాసిన లేఖపై చర్చకు రావాలి

- మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పేదల ఇళ్ల స్థలాల సేకరణ, నిర్మాణాల్లో అవినీతి జరిగినట్లు ప్రధాని నరేంద్ర మోడీకి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అవాస్తవాలతో లేఖ రాశారని గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ విమర్శించారు. పవన్‌కల్యాణ్‌కు చిత్తశుద్ధి వుంటే ఆ లేఖపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వని రీతిలో పేదలకు 30.65 లక్షల ఇళ్ల స్థలాలను ఇచ్చామన్నారు. 21.75 లక్షల మందికి గృహ నిర్మాణ పనులను కూడా చేపట్టామని తెలిపారు. ఇప్పటికే లక్షల మంది లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం మేనిఫెస్టోను అమలు చేయకపోయినా ఏనాడూ ప్రశ్నించని పవన్‌కల్యాణ్.. అన్నీ అమలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా వుండి సొంత నియోజకవర్గానికి సాగు, తాగునీరు ఇవ్వలేని చంద్రబాబు కుప్పంలో పండే పంటలకు విదేశాల్లో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు.

ICICI Home Finance | కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖా కార్యాలయం : నుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జీచేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా అవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు,	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర/ బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	లక్ష్మిపోగు బుజ్జి (రుణగ్రహీత), లక్ష్మిపోగు రాజు (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: LHGTR00001400444 & LHGTR00001395671	డో.నం.11 110 ఎదురు నరసరావుపేట చర్చి 531 వద్ద గుంటూరు-522601.	Rs. 29,45,413/- December 15, 2023	Rs. 26,97,975/- Rs. 2,69,800/-	January 08, 2024 11:00 AM- 03:00 PM	January 19, 2024 02:00 PM- 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 18 జనవరి, 2024న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిద్దర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, నుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 18 జనవరి, 2024న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిద్దర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, నుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 18 జనవరి, 2024న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి గుంటూరు వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 9920807300 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పార్ట్‌నర్ నెక్సెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 01 జనవరి, 2024
ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ICICI Home Finance | కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖా కార్యాలయం: 2ప అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010
శాఖా కార్యాలయం : 54-20-1ఎ, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007
[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జీచేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా అవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

| క్ర. సం | రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/